బీఎఫ్ఏ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 9: ఓయూ పరిధిలోని బ్యాచ్‌లర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ (బీఎఫ్ఏ) (అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్, ఫొటోగ్రఫీ) కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మొదటి, మూడు, నాలుగు, అయిదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 19వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 26వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఎమ్మెస్సీ డేటా సైన్స్ పరీక్ష ఫలితాల విడుదల

ఓయూ పరిధిలోని ఎమ్మెస్సీ డేటా సైన్స్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ డేటా సైన్స్ రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

ఎంఫార్మసీ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఓయూ పరిధిలోని ఎంఫార్మసీ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈనెల 14వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 14లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

బీఏ ఐదో సెమిస్టర్ పరీక్ష తేదీల మార్పు

ఓయూ పరిధిలోని బీఏ ఐదో సెమిస్టర్ పరీక్ష తేదీలను మార్చినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలను ఈనెల 19వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు గతంలో ప్రకటించామని, పరీక్షలను అదేరోజు నుంచి నిర్వహిస్తున్నప్పటికీ, వివిధ పరీక్ష తేదీలను మార్చినట్టు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

శ్రీనివాస రాయప్రోల్ కవిత విజేత 'అజయ్ కుమార్'

కొండాపూర్, నవంబర్ 9: ఆంగ్ల విభాగంలో యువ రచయితలను ప్రోత్సహించేందుకు శ్రీనివాస రాయప్రోల్ లిటరరీ ట్రస్ట్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆంగ్ల విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీనివాస రాయప్రోల్ కవిత పోటీల్లో అజయ్‌కుమార్ విజేతగా నిలిచాడు. చెన్నైకు చెందిన అజయ్‌కుమార్ వర్సిటీలో నిర్వహించిన పోటీల్లో 60 మంది యువ కవులతో పోటీ పడి మొదటి స్థానంలో నిలిచాడు. పోటీల్లో విజేతగా నిలిచిన అతనికి రూ.15వేల నగదును అందజేశారు.

11న ఎంజేఎఫ్ మేడ్చల్ జిల్లా స్థాయి సదస్సు

దుండిగల్, నవంబర్ 9: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్‌లోని పొట్లూరి నాగేశ్వరరావు భవన్(ఏఐటీయూసీ)కార్యాలయంలో ఈనెల 11న మాదిగ జర్నలిస్ట్ ఫోరం మేడ్చల్ జిల్లా స్థాయి సదస్సును నిర్వహించనున్నట్లు ఎంజేఎఫ్(మాదిగ జర్నలిస్టుల ఫోరం) ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎంజేఎఫ్ జాతీయ ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, జాతీయ నాయకులు డప్పు రామస్వామి, ముక్కర్ల లాలయ్య, రాష్ట్ర సలహాదారులు భిక్షం, బూడిద నరేందర్ తదితరులు పాల్గొంటారని ఎంజేఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు టీ.శ్రీనివాస్, కన్వీనర్ జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ అధ్యక్ష కార్యదర్శులు పి.గణేశ్, ఎర్రోళ్ల కృష్ణ తెలిపారు.

సైబర్ సెక్యూరిటీకి ఫుల్ డిమాండ్

మాదాపూర్, నవంబర్ 9: సైబర్ సెక్యూరిటీకి మార్కెట్‌లో గొప్ప డిమాండ్ ఉందని క్వాలిటీ థాట్ అనౌన్స్ సైబర్ సెక్యూరిటీ ఫ్రీ సంస్థ వ్యవస్థాపకుడు రమణ భూపతి అన్నారు. మాదాపూర్‌లోని క్వాలిటీ థాట్ అనౌన్స్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ థాట్ అనౌన్స్ సైబర్ సెక్యూరిటీ ఫ్రీ సంస్థ వ్యవస్థాపకుడు రమణ భూపతి, చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ రాజేంద్ర బొడ్డాతో కలిసి హాజరై మాట్లాడారు. భవిష్యత్‌లో సైబర్ సెక్యూరిటీ నిపుణులను శక్తివంతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కఠినమైన పరిశ్రమ పమలేఖన పాఠ్యాంశాల నుంచి ప్రయోజనం పొందగల ప్రతిభావంతులైన వ్యక్తులను గుర్తించడానికి స్కాలర్‌షిప్ ప్రోగ్రాం రూపొందించబడినట్లు తెలిపారు. ఔత్సాహిక సైబర్ సెక్యూరిటీ అమూల్యమైన జ్ఞానం, నైపుణ్యతను పొందేందుకు ఈ స్కాలర్‌షిప్ పరీక్షకు అవకాశం ఉంటుందన్నారు. నాణ్యత ఆలోచనలో విద్యకు ఆర్థిక అడ్డంకులను విచ్ఛిన్నం చేయడాన్ని విశ్వసిస్తున్నట్లు చెప్పారు. సామర్థ్యం ఉన్న ఎవరైన వారి కలలను కొనసాగించగలరని నిర్ధారిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు 100కు పైగా ప్రయోగాత్మకమైన ప్రాజెక్టుల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. 2021 నుంచి ఇప్పటి వరకు గ్రాడ్యుయేట్లు, బీటెక్ లేదా ఏదైనా డిగ్రీ హోల్డర్లు మొదటి సంవత్సరం విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం లేదా 73861 84914లో సంప్రదించాలని కోరారు.

ప్రజా సంక్షేమానికి కృషి: కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

దుండిగల్, నవంబర్ 9: ప్రజా సంక్షేమానికి నిత్యం కృషి చేస్తున్నామని దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని శంభీపూర్‌కృష్ణకు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందిచిన ఆయన సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

శేరిలింగంపల్లి, నవంబర్ 9: మల్కంచెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం.. రాయదుర్గం మల్కంచెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం తెలియాడుతున్న విషయం స్థానికులు శనివారం సాయంత్రం పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు అక్కడకు చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కష్టపడిన కార్యకర్తలకు అండగా..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి క్యాంపు ఆఫీస్‌లో బీఆర్ఎస్ పార్టీ నేతల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 9: బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్‌పల్లి క్యాంపు ఆఫీస్‌లో బేగంపేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే కృష్ణారావు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో బేగంపేట డివిజన్‌లోని ప్రజా సమస్యలన్నింటిని పరిష్కరించడం జరిగిందన్నారు. మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తూ.. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమ్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నో ఎండ్లుగా ఇబ్బందులు పడుతున్న నాలా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజల సమస్యలను పట్టించుకోడవడం లేదన్నారు. కాలనీలు, బస్తీల్లో ప్రజలుకు అందుబాటులో ఉండి.. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు బీఆర్ఎస్ పార్టీ నేతలు కృషి చేయాలన్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం కష్టపడి చేసిన కార్యకర్తలకు, నమ్మకంతో ఓట్లేసిన ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటాలని, వారికి ఏ కష్టం రాకుండా చూసుకుంటాని, ఎవరు భయభ్రాంతులకు గురికావొద్దన్నారు. స్థానిక సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరీశ్రీహరి, డివిజన్ అధ్యక్షుడు సురేశ్‌యాదవ్, కార్యదర్శి నరేశ్, రాజయ్య, రఘునాథ్, ప్రవీణ్, మాణిక్యం, సునీత, సాయి, శ్రీను, బాల్‌రాజు, జహంగీర్, లక్ష్మీబాయి తదితరులు ఉన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం..

అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలాంటిదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం క్యాంపు ఆఫీస్‌లో ఫతేనగర్ డివిజన్‌కు చెందిన ఎస్.సాయి తేజ కుటుంబానికి రూ.2 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే కృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదలను కష్టకాలంలో ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరీశ్రీహరి, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 9: కేపీహెచ్‌బీ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు.. కేపీహెచ్‌బీ కాలనీలోని ఎస్ఎంఆర్ అపార్టుమెంట్, కల్వరిటెంపుల్ రోడ్డు, మలేషియన్ టౌన్‌షిప్ నార్త్‌బ్లాక్ వద్ద డ్రైనేజీ సమస్యలను జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్వరిటెంపుల్ రోడ్డులోని ఎస్ఎంఆర్ అపార్ట్‌మెంట్ వద్ద రోడ్డుపై డ్రైనేజీ, వర్షంనీరు నిలిచిపోవడంతో తరుచుగా ముంపు సమస్యలు ఎదురవుతున్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలంటే కొత్తగా డ్రైనేజీ పైపులైన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. డ్రైనేజీ పైపులైన్ వేయడంకోసం స్థల యజమానులతో మాట్లాడి సమస్యను పరిష్కంచేలా కృషి చేస్తానన్నారు. అలాగే మలేషియన్ టౌన్‌షిప్ నార్త్‌బ్లాక్ వద్ద డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అపార్ట్‌మెంట్‌లోని డ్రైనేజీనీరు చేరకుండా పనులు చేయాలన్నారు. కాలనీలు, బస్తీల్లో వరదనీరు. డ్రైనేజీనీరు సజావుగా దిగువకు వెళ్లేలా పనులు చేయాలని, భవిష్యత్ ఇబ్బందులు తలేత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు సమన్వంతో పనిచేసి.. డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ శ్రీనివాస్, డీఈ శ్రీదేవి, ఏఈ సాయి ప్రసాద్, జలమండలి జీఎం ప్రభాకర్‌రావు, డీజీఎం షంషీర్, మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి, సాయిబాబాచౌదరి, వెంకట్‌రెడ్డి, నాయి చౌదరి, సురేశ్, ఆదినారాయణ, రాజేశ్, ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నల్లపోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

ప్రత్యేక పూజలు చేసిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

జగద్గిరిగుట్ట, నవంబర్ 9: జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడీ హిల్స్‌లో నూతనంగా నిర్మించిన నల్లపోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాంచిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట లక్ష్మినరసింహస్వామి దేవాలయం మాజీ చైర్మన్ వేణుయాదవ్, నాయకులు అడ్వొకేట్ కమలాకర్, మక్సుద్‌బాయ్, మెట్ల శ్రీను, ఎర్ర లక్ష్మయ్య, వెంకటేశ్, ఎర్వసాయికిరణ్, దేవాలయ కమిటీ చైర్మన్ సురేందర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు బండ మహేందర్, సాయి, మహేశ్, నరేందర్, రవి పాల్గొన్నారు.

ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్‌కు చెందిన మేకల మనోహర్ కూతురు మేకల ప్రిస్బిల్లాను శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలవడంతో పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

దుండిగల్‌లో ఆదిశైవ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

ఆదిశైవ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

దుండిగల్, నవంబర్ 9: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సారెగూడెంలో నూతనంగా నిర్మించిన ఆదిశైవ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్, నాయకులు కే.శ్రీశైలం, శ్రీను, బాల్‌రాజ్, నాగార్జున, భాస్కర్, శేషయ్య, కామేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేయాలి

● జడ్సీ అపూర్వ్‌చౌహాన్

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 9: సమగ్ర కుటుంబ సర్వేను పకబ్బందీగా చేయాలని, ప్రతి కుటుంబం నుంచి పక్కగా వివరాలు సేకరించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాన్ అన్నారు. శనివారం మూసాపేట సర్కిల్ పరిధిలోని బాలాజీనగర్‌లో సమగ్ర కుటుంబ సర్వేను జడ్సీ అపూర్వ్‌చౌహాన్, డీసీ వంశీకృష్ణ పరిశీలించారు. సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్లు సేకరించిన వివరాలను చెక్‌చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జోన్ పరిధిలోని ఐదు సర్కిళ్లలో సమగ్ర కుటుంబ సర్వేను కొనసాగిస్తునట్లు తెలిపారు. సర్వేకు ప్రజలందరూ సహకరించాలని, ఎన్యూమరేటర్లు అడిగే ప్రశ్నలకు కచ్చితమైన సమాదానాలు ఇవ్వాలని కోరారు. సర్వేపై అనుమానాలు వద్దని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అలాగే ఎన్యూమరేటర్లు బాధ్యత సర్వే చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్కిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కులగణన సర్వేపై అనుమానాలు నివృతి చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 9: రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన సమగ్ర ఇంటింటి కులగణన సర్వేపై ప్రజలకు వస్తున్న అనుమానాలను నివృతి చేయాలని కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం కేపీహెచ్‌బీ కాలనీలోని తన నివాసంలో కులగణన సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ చేపట్టిన సర్వేలో 75 ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి ప్రజలు అనుమాన పడుతున్నారన్నారు. బ్యాంక్ అకౌంట్, ఇంట్లోని వస్తువులు లాంటి వ్యక్తిగత వివరాలను సేకరించడం వల్ల భవిష్యత్‌లో ఏదైనా ఇబ్బందులు తలేత్తుతాయ అని బయపడుతున్నారని, సర్వేపై అనుమానాలను నివృతి చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, మస్తాన్, త్రినాథ్, జీహెచ్ఎంసీ సిబ్బంది మాణిక్యం, తదితరులు ఉన్నారు.

ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు అవగాహన

మాట్లాడుతున్న కమిషనర్ సత్యనారాయణరావు

దుండిగల్, నవంబర్ 9: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా శనివారం దుండిగల్ పాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణరావు, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటి వరకు హౌస్ ఓల్డ్ సర్వే ద్వారా సేకరించిన వివరాలను శనివారం నుంచి హౌస్ ఓల్డ్ లిస్ట్ ప్రకారంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (కుటుంబ వివరాల షెడ్యూల్) సేకరించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే కోసం మున్సిపాలిటీని 239 ఎన్యూమరేటర్ బ్లాకులుగా విభజించినట్లు తెలిపారు. అదే విధంగా 10మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌తో సహా మొత్తం 24మంది సూపర్‌వైజర్లను నియమించామన్నారు. వీరందరు నిర్ధేశిత గడువులోగా సర్వే పూర్తిచేయాల్సి ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సునంద, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేకు సహకరించాలి

శేరిలింగంపల్లి, నవంబర్ 9: ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేకు సహకరించాలని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి సర్కిల్‌లోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో సమగ్ర సర్వేలో భాగంగా గోపన్‌పల్లిలోని కార్పొరేటర్ ఇంటికి అధికారులు సర్వే స్టిక్కర్ అతికించారు. శేరిలింగంపల్లి సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ప్రేమ్‌కుమార్‌తో పాటు పలువురు జీహెచ్ఎంసీ అధికారులు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో అస్సాం అసోసియేషన్, శిల్పారామం సంయుక్త నిర్వహణలో ప్రముఖ దివంగత గాయకులు భూపేన్ హజారికాకు నివాళిగా 'లూయిట్పోరియా' పేరిట ప్రత్యేక గాత్ర, జానపద నృత్య ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. అస్సాం జానపద నృత్యాలు, భూపేన్ హజారికా రచించిన, పాడిన పాటలను ఆలపించారు. *– కొండాపూర్, నవంబర్ 9*

ఓటరు నమోదుకు చివరి అవకాశం: డీసీ వంశీకృష్ణ

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 9: ఓటరు నమోదుకు చివరి అవకాశమని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరును నమోదు చేసుకోవాలని ఈఆర్‌వో, డీసీ వంశీకృష్ణ కోరారు. శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌ను ఈఆర్‌వో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గానికి చెందిన ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో చూసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు, చిరునామలో తప్పులు ఉంటే సవరించుకోవాలని, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నేడు కూడా స్పెషల్ క్యాంప్ కొనసాగుతుందని, పోలింగ్ బుత్‌లలో బీఎల్ఓలను కలిసి దరాఖాస్తులు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్తంభించిన ట్రాఫిక్.. వాహనదారుల తిప్పలు

గండిమైసమ్మ-బహదూర్‌పల్లి రోడ్డులో గంటల తరబడి నిలిచిన వాహనాలు

దుండిగల్, నవంబర్ 9: గండిమైసమ్మ-బహదూర్‌పల్లి ప్రధాన రహదారిపై శనివారం రాత్రి ట్రాఫిక్ స్తంభించింది. గంటల తరబడి వాహనాలు కదలకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్‌లో చిక్కుకుని నరకయాతన అనుభవించారు. ప్రధానంగా శనివారం సాయంత్రం బహదూర్‌పల్లిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ నుంచి గంచిమైసమ్మ చౌరస్తా వరకు కిలోమీటర్ల మేర అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొన్నదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 7.30 గంటల వరకు అడుగుతీసి అడుగుపెట్టే పరిస్థితి లేకపోవడంతో ఏం చేయాలో వాహనదారులకు తోచలేదని వాపోతున్నారు. ఎవరైనా ఎమర్జెన్సీ ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకుంటే ఇక అంతే సంగతులని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం వీకెండ్ కావడంతో నగరం నుంచి నర్సాపూర్, మెదక్ వైపు వెళ్లే వాహనాలు తోడవడంతో సమస్య మరింత జఠిలంగా మారిందంటున్నారు. శివారు ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్లను విస్తరించకపోవడం వల్లనే సమస్య ఉత్పన్నమవుతుందని పేర్కొంటున్నారు.

మేయర్ నీలాగోపాల్‌రెడ్డిని కలిసిన ఎంఈవో,హెడ్‌మాస్టర్లు

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

దుండిగల్, నవంబర్ 9: బాచుపల్లి మండల విద్యాశాఖ అధికారి(ఎంఈవో) ఎంవీవీ రామకృష్ణ శనివారం మండల పరిధిలోని నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డిని బాచుపల్లి హిల్‌కౌంటీలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఇందుకు మేయర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. నిజాంపేట్ జడ్పీహెచ్ఎస్ హెడ్‌మాస్టర్ పి.రఘునాథ్, ప్రగతి నగర్ జడ్పీహెచ్ఎస్ హెడ్‌మాస్టర్ ఎన్.చెన్నయ్య పాల్గొన్నారు.

చంద్రమౌళీశ్వరాలయంలో కార్తిక మాసోత్సవాలు

సిటీబ్యూరో, నవంబర్ 9(నమస్తే తెలంగాణ): కార్తిక మాసాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలి ఇందిరానగర్‌లోని జీపీఆర్ఏ క్వార్టర్స్‌లో శ్రీరాజరాజేశ్వరిసమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో కార్తికమాసోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి రోజు ఉదయం ఆరున్నరకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, అష్టోత్తరపూజ, సాయంత్రం ఆరుగంటలకు ఆకాశదీపోత్సవం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈనెల 15వ తేదీ శుక్రవారం కార్తికపౌర్ణమిరోజున ఉదయం 11గంటలకు సత్యనారాయణ స్వామి వ్రతం, సాయంత్రం 7గంటలకు జ్వాలాతోరణ ప్రదక్షిణం ఉంటుందని తెలిపారు. 19న మంగళవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం, జ్యోతిర్లింగార్చన ఉంటాయని పేర్కొన్నారు.

ప్రార్థనా మందిరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

దుండిగ